అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 247 | శనివారం 28 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## ఆగస్ట్ 15వ తేదీ నుంచే

# మహిళలకు ఉచిత బస్సు



- మరో పథకానికి డేట్ ఫిక్స్..
- ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన
- మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చ
- ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలి
- తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలి
- ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలి

అంకుశం ప్రత్యేక ప్రతినిధి **అమరావతి**

సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళా శక్తి పేరిట ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం హామీపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలని సూచించారు. తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలని తెలిపారు. - మిగతా3లో

## మహా న్యూస్‌పై

# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



- దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కఠిన చర్యలు తీసుకోవాలి
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 28**

మహా న్యూస్ కార్యాలయంపై రాజకీయ పార్టీలు దాడి చేయడం మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఇది మాయని మచ్చ అని దాడుల ద్వారా మీడియాని తమ ఆధీనంలో తీసుకోవాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశులు, ఆనంతపురం జిల్లా కార్యదర్శి విజయరాజు తీవ్రంగా ఖండించారు, దాడి చేసిన వారిపై పీడి యాక్ట్ - మిగతా2లో

## విజయవాడపోలీస్ క్వార్టర్స్ పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్, సీపీ రాజశేఖర్ బాబు



**అంకుశం ప్రతినిధివిజయవాడ : జూన్ 28**

విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల పోలీస్ క్వార్టర్స్ ను ఎంపీ కేశినేని శివనాథ్ , విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తో కలిసి శనివారం పరిశీలించారు. శిథిలావస్థలో వున్న పోలీస్ క్వార్టర్స్ ను కూల్చివేసి వాహనాల పార్కింగ్ కి ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టాలని పోలీస్ కమిషనర్ కు ఎంపీ సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్ పోలీస్ క్వార్టర్స్ తిరిగి భవనాల పరిస్థితిని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎ.డి.సి.పి గుణ్ణం రామకృష్ణ, ఎ.సి.పి దుర్గారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్..

# ప్రచారమేమో చంద్రబాబుది

- చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలే
- కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు
- 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు
- ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది
- అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో

# నేరాల సంఖ్య తగ్గింది



- సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉంది
- మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని..
- సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది
- హోంమంత్రి వంగలపూడి అనిత

# 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్.. ప్రచారమేమో చంద్రబాబుది




**తాడేపల్లి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్. ఆయన సీఎం అయిన ప్రతీసారి ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు. శనివారం, జూన్ 28 తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదనే విషయాన్ని పోతిన మహేష్ గుర్తు చేశారు. ' 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు. 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు. ఇలా ప్రతిసారీ దారుణమైన అబద్దాలు చెప్పి జనాన్ని వంచిస్తూనే ఉన్నారు. కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నట్టు చంద్రబాబుకు చెందిన ఎల్లోమీడియానే చెప్పింది. మరి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?, ప్రపంచంలో ట్రెండింగులో ఉన్న నాలుగు పదాలను పట్టుకుని అది తానే చేశానంటూ భజన చేయించుకోవటం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు చెప్పే మాటలు హంబక్కేనని ప్రజలు గుర్తించాలి. జగన్ తెచ్చిన పరిశ్రమలను కూడా తానే తెచ్చినట్టు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది. అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు. కానీ చంద్రబాబు చేసినట్టు భజన చేసుకుంటున్నారు ఇలా అనేక ప్రాజెక్టులను జగన్ తెస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. పెట్టుబడులు తెచ్చేది జగన్, ప్రచారం చేసుకునేది చంద్రబాబు. కూటమి నేతల బెదిరింపులు, దాడులకు పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎవరైనా పెట్టుబడులు పెట్టటానికి వస్తారా?, బాలాజీగోవిందప్ప లాంటి పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇక ఎవరు పెట్టుబడులు పెడతారు?, జిందాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక మహారాష్ట్రకు పారిపోయారు. తాడిపత్రిలో ఆదినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడి చేయించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సిమెంట్ ఫ్యాక్టరీలపై దాడి చేయించారు. శ్రీకాకుళం, శ్రీకాళహస్తిలలో అక్కడి ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం వేధించలేదా?, మైహోం వారి సిమెంట్ ఫ్యాక్టరీపై వేధింపులకు పాల్పడలేదా?, కృష్ణపట్నం పోర్టు నుండి కమీషన్లు ఇవ్వలేదని సోమిరెడ్డి దాడి చేశారు. కమీషన్లు ఇవ్వకపోతే ఎమ్మెల్యేలు సీజ్ ద ఫ్యాక్టరీ అంటున్నారు. ఇలాంటి వారి వలన రాష్ట్రానికి ఎలా పెట్టుబడులు వస్తాయి?, అశోక్ లేలాండ్ 2021లో జగన్ హయాంలోనే ఉత్పత్తి ప్రారంభించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టింగ్ కూడా అయింది. కానీ లోకేష్ వెళ్ళి మళ్ళీ ప్రారంభిస్తున్నట్టు బిల్డప్పులు ఇచ్చారు డైకిన్ సంస్థ 2022లో జగన్ హయాంలో ప్రారంభిస్తే దాన్ని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నారు. ఎవరి హయాంలో ఎన్నెన్ని పరిశ్రమలు వచ్చాయో చర్చకు సిద్దమా?, చంద్రబాబు బినామీ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములను కట్టబెడుతున్నారు. ఎకరం 99 పైసలకే ఎవరికోసం ఇస్తున్నారో చంద్రబాబు, లోకేష్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు ఏమీ లేవు. ఉద్యోగాల కల్పన అనేదే జరగటం లేదు. కానీ వేల కోట్ల విలువైన భూములను తమ బినామీ కంపెనీలకు దోచి పెడుతున్నారు. దీనిపై ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి' అని పోతిన మహేష్ పేర్కొన్నారు.

# కాటమనేని భాస్కర్‌కు స్థానచలనమేనా




**విజయవాడ :** ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ– సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంటకాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్ధసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ–సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అడెందర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఏ శాఖకు సంబంధించిన సిబ్బంది అదే శాఖలో కొనసాగాల్సి ఉన్నా సదరు అధికారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో 2014–16 మధ్య కాలంలో సమీకరించిన 34వేల ఎకరాలకు సంబంధించి రైతుల వాటా ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌలిక సదుపాయాల లేకపోవడంపై వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రెండో దశ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతుల ఫిర్యాదులను పరిసీఆర్డీఏలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి దాని బాధ్యతల్ని సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత కమిషనర్ కన్నబాబును రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా నియమించనున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న హరిజవహర్‌లాల్ జూన్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ఆ పోస్టులోకి కన్నబాబును పంపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సీఆర్డీఏ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది

# హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ



కాకినాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్ కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

## మహా న్యూస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం,,,,

-మొదటిపేజీ తరువాయి

ప్రయోగించాలని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావత్వం కాకుండా తెలంగాణ ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు తన 30 ఏళ్ల జర్నలిస్టు ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని ఇటువంటి దుర్మార్గమైన సంఘటన గతంలో ఎప్పుడూ చూడలేదని ఉద్యమ చరిత్రలో ఇటువంటి సంఘటన ఎప్పుడూ చూడలేదని ఇది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని రాజకీయ పార్టీలు తమ తీరును మార్చుకోవాలని మచ్చా అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి చూపించే మీడియాను కట్టడి చేయాలని దుర్మార్గమైన ఆలోచనతో ఈలాంటి దాడులు రాజకీయ పార్టీలు భయభ్రాంతులకు గురిచేయడం మీడియా స్వేచ్ఛను కాలరాయాలని చూస్తే ప్రజలు ఇలాంటి వాళ్లను రాజకీయంగా భూస్థాపితం చేసే దానికి సిద్ధంగా ఉంటారని గుర్తుపెట్టుకోవాలి, ప్రతి విషయాన్ని నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది మీడియా, మీడియాపైన కార్యాలయాలపైన దాడి చేయడం క్షమించరాని నేరం ఈలాంటి వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని మీడియా స్వేచ్ఛను బతికించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు

## ఆగస్ట్ 15వ తేదీ నుంచే మహిళలకు ఉచిత బస్సు

-మొదటిపేజీ తరువాయి

ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం

అలాగే.. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గింది

**విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని హోంమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైస్ కిట్‌లను అధికారులకు మంత్రి అందజేశారు. ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కమలం ఎందుకో సైలెంట్

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

## యనమలకు రిటైర్మెంట్...

**కాకినాడ :** తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేక వ్యూహం అంటూ ఒకటి ఉంటుంది. ఆ పార్టీ విధానాలను అనుసరించి అనుకూల మీడియాలో కథనాలు ప్రచురితం అవుతాయి. ఆ సెక్షన్ ఆఫ్ మీడియాలో ప్రాధాన్యత అంశాలు మారుతుంటాయి. ప్రస్తుతం టిడిపి అనుకూల మీడియాలో లోకేష్ బృందానికి ఎక్కువగా ప్రాధాన్యత దక్కుతోంది. వారితో పోల్చుకుంటే సీనియర్లకు ఏమంత ప్రాధాన్యత లేకుండా పోతోంది. ఇటీవల పార్టీలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఎందుకనో ఆయన విషయంలో టిడిపి అనుకూల మీడియాలో పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. దీంతో రకరకాల చర్చ నడుస్తోంది. తెలుగుదేశం పార్టీలో యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్లేనని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆయన కుటుంబానికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. కూతురుకు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. అల్లుడికి పార్లమెంట్ స్థానాన్ని ఇచ్చారు. ఆ ఇద్దరూ గెలిచారు. అయితే ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేసిన యనమల రామకృష్ణుడు కు మాత్రం ఎటువంటి చాన్స్ లేకుండా పోయింది.తెలుగుదేశం పార్టీకి అధికారంతో సంబంధం లేకుండా యనమల రామకృష్ణుడుక ఎనలేని ప్రాధాన్యమిస్తూ పదవులు ఇచ్చారు చంద్రబాబు. చివరకు 2014లో ఆయన ఎమ్మెల్సీగా ఉంటే ఆర్థిక శాఖ మంత్రిగా తన క్యాబినెట్లో చోటిచ్చారు.

# పెనుకొండలో ఇంటింటికీ తాగునీరు





- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పెనుకొండలో రూ.62 లక్షలతో అన్న క్యాంటీన్ కు భూమి పూజ
- రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం
- రూ.16 కోట్ల ఎన్టీఆర్ స్మార్ సిటీకి త్వరలో భూమి పూజ
- మూడేళ్ల నుంచి సొంత నిధులతో అన్న క్యాంటీన్ నిర్వహణ : మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి పెనుకొండ : జూన్ 28:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా పెనుకొండ పట్టణంలో రూ.100 కోట్లతో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించనున్నామని, మరో రూ.2 కోట్లతో పెనుకొండ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయడంతో పాటు పరికరాలు అందజేయనున్నామని తెలిపారు. పెనుకొండ పట్టణంలో రూ.1.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రూ.62 లక్షలతో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ కు ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. పేదలకు మూడు పూటలా కడుపు నింపాలన్న సదుద్దేశంతో అన్న ఎన్టీఆర్ పేరు మీద 2014-19లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. తరవాత వచ్చిన జగన్ రెడ్డి ఆ క్యాంటీన్లను మూసివేశాడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా మరికొన్ని అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. దీనిలో భాగంగా రూ.62 లక్షలతో పెనుకొండలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**కార్యకర్తలు కాలరు ఎగరేసేలా పాలన**

కేవలం ఏడాది కాలంలోనే కూటమి నాయకులు, కార్యకర్తలు కాలరు ఎగరేసేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఉచిత ఇసుక, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. పోలవరం, అమరావతి రాజధాని పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల విలువ చేసే పరిశ్రమలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా సామాజిక పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**పెనుకొండ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నా...**

పెనుకొండ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటునేలా పాలన సాగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.
మూడేళ్ల నుంచి అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నా... ఆర్థిక ఇబ్బందులున్నా... గత ఎన్నికల ముందు నుంచి పెనుకొండ పట్టణంలో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తూ వస్తున్నానని మంత్రి సవిత తెలిపారు. మూడేళ్ల నుంచి రోజుకు 400ల నుంచి 500ల మంది పేదలకు కడుపు నిండా భోజనం పెట్టామన్నారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ నాయకులు ఈ అన్న క్యాంటీన్ ను అడ్డుకోడానికి ఎన్నో కుట్రలు పన్నారని మంత్రి మండిపడ్డారు. తొలుత అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటీన్ నిర్వహించగా తొలగించారని, తరవాత తన సొంత స్థలంలో ఏర్పాటు చేయడంతో ఏమీ చేయలేక పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, మున్సిపల్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవర్ని రీకాలింగ్ చేయాలో ప్రజలకు బాగా తెలుసు

అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు

వైసీపీ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 28:** రాష్ట్రంలోని ప్రజలందరికీఎవర్ని రీకాలింగ్ చేయాలి ఎవర్ని ఎక్కడుంచాలన్నది ప్రజలకు బాగా తెలుసునని అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మేము ఎన్నికల ముందు ఏం హామీలు ఇచ్చాము ఏవి నెరవేరుస్తున్నామన్నది మాకు స్పష్టత ఉందని అలాగే ప్రజలకు కూడా బాగా తెలుసునని ఎమ్మెల్యే కామెంట్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీలు నెరవేర్చేలా చేశారన్నారు. ఇందులో మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని.. అలాగే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూడా అమలు కాబోతున్నాయన్నారు. ఇవన్నీ తట్టుకోలేక రీకాలింగ్ అంటూ కొత్త నాటకాలకు వైసీపీ నాయకులు తెర లేపారన్నారు. సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని అదే మీరు కుట్రలతో ప్రజల వద్దకు వెళ్తే వారే మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఓ వైపు పరామర్శల పేరుతో జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని ఇంకోవైపు ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన తప్పులకు వరుసగా జైలు బాట



పడుతున్నారని దగ్గుపాటి విమర్శలు చేశారు. ప్రజల్లో రోజు రోజుకీ మరింత పలుచన అవుతున్నామనే భావనతో ప్రభుత్వంపై ఏదో ?ఒక దుష్ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రీకాల్ అంటున్నారన్నారు. ప్రజలు వీటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలి

- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 28 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్ డిఎం, ఎల్డిఎం, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సిఎస్డిటిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎల్డీఎంని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పంపిణీ కానీ అన్ పెయిడ్ పెన్షన్లను రెండు రోజుల్లో బ్యాంకుకు తిరిగి కట్టాలన్నారు.

- సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను శనివారంలోపు 40 శాతం పూర్తి చేయాలని, 30వ తేదీలోపు పూర్తిగా అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ అంశాలకు సంబంధించి ఏపీ సేవా సర్వీసెస్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెంబర్ డిలీషన్ ఇన్ రైస్ కార్డ్, కరెక్షన్ ఆఫ్ రాంగ్ ఆధార్ సీడింగ్, రైస్ కార్డ్ యూనిట్స్ ఈ-కేవైసీ, తదితర అంశాలకు




సంబంధించి పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

- ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి శైలజ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ చానల్ కార్యాలయం పై దాడిని ఖండించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 28:** హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు . లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా కోరారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 28:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన పలు సమస్యలను త్వరితగతిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి సమస్య త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## మండపేటలో సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 28:** సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం త్వరలో డోర్ టు డోర్ కార్యక్రమం మొదలుకానుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తిచేసుకున్న సంధర్బంగా ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలు అలాగే సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేసే ప్రక్రియే డోర్ టు డోర్ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జ్ లు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, మండలపార్టీ అధ్యక్షులు, గ్రామపార్టీ అధ్యక్షులు, కె.ఎస్.ఎస్ సభ్యులు తమ వంతు భాధ్యతగా ప్రతీ ఇంటిని సందర్శించి "డోర్ టు డోర్" కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందర్శించిన ఇళ్లను నమోదు చెయ్యడానికి "మై టీడీపీ" అనే యాప్ ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. అనంతరం ఈ యాప్ ను ఉపయోగించే విధానాలను అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ పలివెల ప్రకాష్ అందరికీ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, మండపేట పట్టణ అధ్యక్షులు మచ్చా నాగు, మండపేట మండల అధ్యక్షులు కర్రి తాతరావు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, వాదా ప్రసాదరావు, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె... 36రోజులైన పట్టించుకోని అధికారులు..



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 28:** నెలకు పైగా హక్కులు కోసం పోరాడుతున్నా తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఇంజనీరింగ్ కార్మికులు వాపోయారు. తమ హక్కుల సాధన కోసం మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల చేస్తున్న సమ్మె శనివారం 36వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బరాజు మాట్లాడుతూ 13 వేల రూపాయల జీతంతో కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉందన్నారు. దయానియా పరిస్థితులతో తమ కుటుంబాలను పోషిస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ పరిస్థితులను అర్థం చేసుకుని జీతాలు పెంచి తమను ఆదుకోవాలని కోరారు. శుక్రవారం వద్దేస్వరం లో గల సి.డి.ఎం.ఎ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కార్మికులు కలసి నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కప్పల అన్నవరం,పిట్టా ప్రవీణ్ కుమార్, సైనం భాస్కరరావు, మందపాటి గన్నియ్య, వెంకటేశ్వర్లు, తలాటి వెంకన్న, వాసంశెట్టి బాలరాజు,టెకి వెంకన్న,కప్పల సురేంద్ర,గంటి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జూలై నెలలో తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు.....



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 28:** తిరుపతి శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో విశేష ఉత్సవాలు జూలై 05, 12, 19, 26 తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. అనంతరం ఆలయంలో ఊంజల్ సేవ జరుగనుంది.

- జూలై 10వ తేదీన పౌర్ణమి నాడు ఆలయంలో ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర కలశాభిషేకం జరుగనుంది. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు తిరుచ్చిపై ఊరేగనున్నారు.
- జూలై 16న ఆణివార ఆస్థానం.
- జూలై 20 - 22 వరకు పవిత్రోత్సవాలు, జూలై 19న అంకురార్పణ.- జూలై 24న పునర్వసు నక్షత్రం మరియు అమావాస్య సందర్భంగా ఉ. 7.00 గం.లకు సహస్రకలశాభిషేకం, ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం, రాత్రి 7.00 గం.లకు హనుమంత వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

తిరుపతి కపిలేశ్వర స్వామి ఆలయంలో...
జూలై 06 - 09వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 28 :** జిల్లాకు సంబంధించి ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యాంత్రాములు భద్రపరిచిన గోదామును వద్ద 24/7 పటిష్టమైన భద్రత ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవిన్యూ అధికారి మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు,రాజకీయ పార్టీల నాయకులతో కలసి నగరంలలోని పాత ఆర్డీఓ ఆఫీసు సమీపంలో భద్రపరిచిన ఈవీఎంల గోదామును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, మేరకు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదామును ఓపెన్ చేసి గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, క్షుణ్ణంగా పరిశీలన అనంతరం మళ్ళీ రాజకీయ పార్టీల నాయకులు సమక్షంలో క్లోజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు యోగేశ్వరి దేవి, ఎలెక్షన్ డిటి కనకరాజు, బిజెపి నుంచి యం పి.ఈశ్వర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఈమామ్ వలీ, వైఎస్సార్ పార్టీ నుంచి శ్రీనివాసులు, ఆమాద్మీ పార్టీ నుంచి ఎస్.మసూద్ వలి, జనసేన పార్టీ నుంచి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జాకీ స్థానంలో రేమండ్ సంస్థ

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**330కోట్ల పెట్టుబడులతో.. 3వేల మందికి ఉపాధే లక్ష్యం**

**ఇచ్చిన మాట ప్రకారం గార్మెంట్స్ సంస్థను తీసుకొచ్చాం**

**రాప్తాడును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం.. ఎమ్మెల్యే సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 28:** రాప్తాడు నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రాబోతోంది. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్ కు వెళ్లి యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మేము మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్ ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర 26.87 ఎకరాలను ఎకరా రూ. 20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపై ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదూలూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని.. ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని.. ఇక్కడ రైతులను ఒ?ప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు...


## పెదనందిపాడు విద్యాభివృద్ధి సంస్థ కు రూ. మూడు లక్షల విరాళం.

బయో ఫోర్ ఫౌండేషన్ ఉదారత




**అంకుశం న్యూస్ గుంటూరు జూన్ 28:** గుంటూరు జిల్లా లోనిపెదనందిపాడులో 57 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన పి ఏ ఎస్ కళాశాల, నంది స్కూల్ అభివృద్ధికి బయో ఫోర్ ఫౌండేషన్ రూ. మూడు లక్షల విరాళం అందజేసింది. సంస్థ ప్రతినిధులు డాక్టర్ రంగిశెట్టి జగదీష్ బాబు, డాక్టర్ పుల్ల గొర్ల మాణిక్య రెడ్డి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సంస్థ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు కాళహస్తి తెలిపారు. ప్రతి ఏటా మెరుగైన ఫలితాలను సాధిస్తూ ఈ సంస్థ మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు మేలు చేయాలనే దృక్పథంతో ఈ విరాళాన్ని సంస్థ ప్రతినిధులు జగదీష్ బాబు, మాణిక్య రెడ్డి అందజేసినట్లు కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ ప్రకటించారు. కళాశాలలో దాతల విరాళంతో ఇప్పటికే అనేక మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు అధ్యక్షుడు కాళహస్తి వివరించారు. ఈ సంస్థ యొక్క మెరుగైన పర్యవేక్షణ, చిత్తశుద్ధితో పనిచేసే ఉపాధ్యాయుల వలన ఈ ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన అన్నారు.. బయో ఫోర్ ఫౌండేషన్ కోవిడ్ సమయంలో కళాశాల, నంది పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులకు మందులు, కిట్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు సత్యనారాయణ తెలిపారు. పెదనందిపాడు పరిసర ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి బయో ఫోర్ ఫౌండేషన్ అందించిన సహకారానికి అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు చెప్పారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి, విద్యారంగంలో వస్తున్న మెరుగైన ఫలితాలను పరిశీలించిన బయో ఫోర్ సంస్థ తొమ్మిది సంవత్సరాల నుంచి నిధులు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలి: చంద్రశేఖర్ యాదవ్



**– ఆర్టీసీ ఆర్ఎం కి వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 28:** అనంతపురం జిల్లాలో విద్యా సంవత్సరం మొదలైన నేపథ్యంలో దూర ప్రాంతాల నుండి విద్యను అభ్యసించే పాఠశాల, ఇంటర్ విద్యార్థులకి సరైన, సమయానుకూలంగా బస్సు సౌకర్యాల్ని కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ జిల్లా రీజనల్ మేనేజర్ (ఆర్ ఎం) సుమంత్ కి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యని అభ్యసించే విద్యార్థులకు కళాశాలల సమయం మార్పు చేసిన విషయాన్ని ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. చాలామంది విద్యార్థులు బస్సులు లేక సరైన సమయానికి కళాశాలకి మరియు ఇంటికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు సమయం మార్పు వల్ల సాయంత్రం ఆలస్యంగా ఇంటికి చేరుతున్నారన్నారు. సరైన బస్సు సౌకర్యాలు లేక చదువుని మానేసి ఇంట్లోనే ఉండిపోయే పరిస్థితి జిల్లాలో నెలకొనిందని తెలిపారు. దీని ద్వారా డ్రాపౌట్స్ పెరిగే అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ అధికారిగా చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులని తెలుసుకొని విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడానికి ఇంటర్ విద్యార్థులకు సమయం పెంచారన్నారు. ఫలితంగా ప్రభుత్వ విద్య నీరుగారనున్నదన్నారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మరియు బస్సు సౌకర్యాలు లేకుండా విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యను అభ్యసించడానికి అడ్మిషన్ లేవన్న బోర్డులు దర్శనం ఇచ్చే పరిపాలన సాగిందని కొనియాడారు. ఇప్పుడు స్కూల్లు మూసివేత ప్రక్రియ కూటమి పాలనలో జరుగుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు బస్సు సౌకర్యాలు హాస్టల్ వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. విద్యార్థులకి సమయానుకూలంగా జిల్లాలోబస్సులు నడపాలని ఆర్ ఎం ని కోరారు. దీనిపై అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్ ఎం నాయకులకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, మంజునాథ్ రెడ్డి కార్యదర్శులు అశోక్ నిశాంత్ రెడ్డి నగర అధ్యక్షులు కైలాష్ కార్యదర్శిలు ఫయాజ్,రాహుల్ రెడ్డి, గౌస్,అమీర్, తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని




**కనిగిరి జూన్ 28 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, ధర్మపత్ని సుధారాణి, కుమారులు శ్రీరామ్ చౌదరి, నందకిషోర్ చౌదరి శనివారం కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చావ కాంతమ్మ, మేడసాని వెంకటస్వామి, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దారపనేని సుబ్బారావు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ తో దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యాం ను పరామర్శించిన దారపనేని



**కనిగిరి జూన్ 29 అంకుశం న్యూస్:** ప్రకాశం జిల్లా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అనుచరులు, చిన్ననాటి స్నేహితులు అయినటువంటి అయినా బత్తిని ఘనశ్యాం ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో కొంత అస్వస్థతకు గురైన ఘనశ్యాం చెన్నైలోని అపోలో హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన ఘన శ్యాం ను దారపనేని ఒంగోలులోని ఘన శ్యాం నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. వరద నాగేశ్వరరావు స్వామి, తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## స్కేటింగ్ లో రెండో బహుమతి సాధించిన తారక్ ధీప్ ని అభినందించిన జెసి పవన్ రెడ్డి..



హైదరాబాద్ లో నివాసం ఉంటున్న పెద్ద పప్పూరు మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు తారక్ దీప్ రెడ్డి కుమారుడు కోలకత్తా లో జరిగిన స్కేటింగ్ లో పోటీలలో రెండో బహుమతి సాధించాడు. ఈరోజు అనంతపురం జిల్లా టీడీపీ నాయకులు జెసి పవన్ రెడ్డి గారిని హైదరాబాద్ లోని నివాసం నందు తండ్రితో కలిసి ఆ బాలుడు కలిశాడు. ఈ సందర్భంగా జెసి పవన్ రెడ్డి గారు తారక్ ధీప్ రెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు...

## రాష్ట్రంలో క్రీడాభివృద్ధి లక్ష్యం

, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) భేటీ.



**అంకుశం ప్రతినిధి విజయవాడ జూన్ 28 :** రాష్ట్రంలో క్రీడాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఎంపీ కేశినేని చిన్ని అన్నారురాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ను విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి శాలువా తో సత్కరించి విజయవాడ కనకదుర్గమ్మ చిత్ర పటాన్ని బహుకరించారు. అనంతరం ఇరువూరు రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు మెరుగైన క్రీడా అవకాశాల కల్పనపై చర్చించుకున్నారు . అలాగే ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (%ూజూ%), ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (%ూూ్యా%) కార్యకలాపాల సమన్వయంపై విస్తృతంగా చర్చ జరిపారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు గల అవకాశాలపై ఇద్దరు నేతలు సమాలోచించారు

## రంగంపేట మండల వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 27:** రంగంపేట మండలం కోటపాడు శివారు రామకృష్ణపురంలో.. జల జీవన్ మిషన్ పథకం ద్వారా 34.80 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే వాటర్ ట్యాంక్, త్రాగునీటి కుళాయిలు, పైపు లైన్లు ఏర్పాటుకు శంకుస్థాపన తరువాత కోటపాడు శివారు రామేశంపేటలో15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల, కోటపాడు గ్రామ, కోటపాడు శివారు రామేశంపేట గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.